

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 10 జూన్ 2025

పేజీలు 8




# టిడిపి వెంటే బలిజ సామాజిక వర్గం

-టిడిపి బలోపేతానికి గెలుపుకు నిరంతరం చేస్తాం,,

- ప్రాధాన్యత ఇస్తున్న పార్టీకే మా మద్దతు,,,

-భవిష్యత్తులో కూడా మాకు ఇలాగే మద్దతు అందించాలి,,,

-బలిజల ఆత్మీయ సమ్మేళనంలో చమర్తి జగన్మోహన్ రాజును కోరిన బలిజ నాయకులు,

**రాజంపేట ,మేజర్ న్యూస్:** టిడిపి వెంటే తాము ఉంటామని, టిడిపి గెలుపు కోసం, పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని బలిజ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశంలో భారీగా బలిజ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిలో బలిజలకు సముచిత స్థానం లభిస్తుందని, బలిజ సామాజిక వర్గానికి చెందిన సామాన్య కార్యకర్తలకు కూడా మంచి పదవులు ఇస్తూ గౌరవప్రదమైన హెూదాలో తెలుగుదేశం పార్టీ ఉంచుతుందని, అందుకే తామందరం టిడిపికి అండగా ఉంటామని తెలియజేస్తున్నామని, అలాగే భవిష్యత్తులో కూడా టిడిపి పార్టీ బలిజలకు సముచిత స్థానం కల్పించి మరింతగా తోడ్పాటు అందించాలని వారు తెలియజేశారు. పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అనంతరం చమర్తి మాట్లాడుతూ బలిజ సామాజికవర్గం కు తెలుగుదేశం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, అనేకమంది నాయకులకు ఉన్నత పదవులను కట్టబెట్టిందని, భవిష్యత్తులో కూడా వారి గౌరవం ఏమాత్రం తగ్గకుండా చూసుకునే బాధ్యత టిడిపిలో ప్రతి నాయకుడి పై ఉందని, తాము కూడా ఎల్లప్పుడూ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇస్తూనే ప్రతి కార్యకర్తకు నాయకునికి అండగా ఉంటామని చమర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి, గంప శివ, చంగల్ రాయుడు, కొండ శీను, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, ఎం ఎల్ నర్సయ్య, చంగల్ రావు, శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహ, మోహన్, చంద్రమోహన్, వెంకటస్వామి, హరినాథ్, కే ఎస్ నరసింహులు, రంగయ్య, చంద్రశేఖర్, పశుపతి, గిరిధర్, నరసింహారావు, సుధాకర్, వరదయ్య, కదిరయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## మానసిక ఆరోగ్యం, భావోద్వేగాల సమతుల్యతలు

# యోగాతోనే సాధ్యం

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

-అన్నమాచార్యుల వారి 617 వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాకలో ఘనంగా నిర్వహించబడిన యోగాంధ్ర కార్యక్రమం

-జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించి అన్నమాచార్యుల వారికి ఘన నివాళి





**రాజంపేట, మేజర్ న్యూస్:** శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని, అన్నమాచార్యుల వారి 617వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాకలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించి అన్నమాచార్యుల వారికి ఘన నివాళి ఇచ్చామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో మిగతా 2లో

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



-అన్నమయ్య సన్నిధిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా యోగాంధ్ర కార్యక్రమం

-ప్రజా ఆరోగ్యం పై కుటుంబ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంది

-అధికారులు నాయకులు ప్రజలు ప్రతిరోజు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి

-యోగ సర్వరోగ నివారిణి

-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు  చమర్తి జగన్ మోహన్ రాజు

-యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి

2లో





## 33 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటుకు కార్యాచరణ

### - ప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఎన్నో దశాబ్దాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.మండలంలోని వలసపల్లి పంచాయతీ నందు ఆటోనగర్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని సోమవారం ఎమ్మెల్యే అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ త్వరలో 33 ఎకరాల్లో ఆటోనగర్ అందుబాటులో ఉంటుందని,చాలా వరకు చేతివృత్తుల వారు ఆటోనగర్ నందు పనులు చేసుకునేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఆటోనగర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆహ్వానించడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.ఈ ఆటోనగర్ పేద ప్రజలకు కార్మికులకు అందజేస్తామని,ఈ ప్రాంతాన్ని గణనీయంగా చేస్తామని ప్రకటించారు.అంతేకాకుండా మదనపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ నిర్మూలనకు చర్యలు చేపడతామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తెలుగుదేశం నాయకులు గురు మంచూరు,కత్తి లక్ష్మన్న,చుక్కా విజయ్ కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ...



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ములకలచెరువు తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్లు కూడలి వరకు యోగ పై అవగాహన ర్యాలీ తాసిల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరి నారాయణ, ఎంఈఓ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా పట్ల శిక్షణ తరగతులు చేపడుతున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగం కావాలి

**సిద్ధవటం మేజర్ న్యూస్:** యోగ ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగం కావాలని ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యమని మండల విస్తరణ అధికారి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ప్రధాన రహదారి కూడలిలో సోమవారం యోగ సాధన కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి, మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగం కావాలని ఆరోగ్యవంతమైన సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పని ఒత్తిడికి గురవుతున్నారని, ఈ ఒత్తిడికి యోగ ఒక దినచర్య ఔషధం లాంటిదని దీర్ఘకాలిక వ్యాధులకు యోగ తో నివారణ అవుతుందని ప్రజలకు అవగాహన చేసి ర్యాలీ నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేష్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## యోగాతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)
భాగంగా సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో 617 మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద 617 మందితో కలిసి యోగా ఆసనాలు వేయడం జరిగిందన్నారు. తొలి తెలుగు వాగ్గేయకారుడు, తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించిన సంకీర్తనాచార్యుడు శ్రీ అన్నమయ్య నడయాడిన నేలలో ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడిందని, ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ అన్నమాచార్యుల జయంతిని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేసినట్లుగా పేర్కొన్నారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగద్విఖ్యాతి పొందిన



సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే.. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందని, నేడు ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. నేటి కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు టిడిపి నాయకులు జగన్ మోహన్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ నైడియా దేవి, రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి, రాజంపేట మండలం ప్రత్యేక అధికారి గురు ప్రకాష్, రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**రాజంపేట ,మేజర్ న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, సకల రోగాలు నివారణకి యోగ మంచి మార్గమని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట నియోజకవర్గంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో బోయినపల్లి అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద యోగాంధ్ర కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ చమర్తిజగన్ రాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా గురువు బాబు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను చేసే పద్ధతి నేర్పుతూ ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివివరంగా తెలియజేయడం జరిగినది. ప్రభుత్వం ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో యోగా ఆంధ్ర కార్యక్రమంతో ప్రతి ఒక్కరిని యోగా వైపు నడిపించి ఆరోగ్యవంతులుగా చేయాలని గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, అందుకే ప్రజలు నాయకులే కాకుండా అధికారులతో కూడా రాష్ట్ర



మొత్తం అన్ని గ్రామాల్లోనూ కార్యాలయాల్లోనూ యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు పొందితే ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలియజేశారు.లిఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పలువురు అధికారులు ప్రజలు మరియు మహిళలు భారీగా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



## శారీరక మానసిక ఉల్లాసానికి యోగాసనాలు

### -ఎంపీడీఓ రామచంద్ర

**సంబేపల్లి మేజర్ న్యూస్:** శారీరక మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఎంతో దోహదపడుతాయని ఎంపీడీఓ రామచంద్ర తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా సోమవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ యోహాసనాలపై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, భుజంగాసనం, ఓంకారం, వజ్రా సనం, తదితర ఆసనాలతో పాటు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జూన్ 21వతేది యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని విశాఖ పట్టణం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ల ఆధ్వర్యంలో ఐదు లక్షల మందితో యోగా దినోత్సవం జరుగుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగాజిల్లా కలెక్టర ఆదేశాల మేరకు బుధ వారం యోగంధ్ర నిర్వహించినట్లు తెలియజేశారు. యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే యోగాంధ్ర లక్ష్యమన్నారు. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాలలో రెవిన్యూ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు,కార్యకర్తలు, ఉపాది హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తాగునీటి బోరుతో వ్యవసాయం చేస్తున్న ప్రబుద్ధుడు

### - కమిషనరుకు మొర్రోళ్లపల్లె ప్రజలు వినతి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఆరేళ్ల క్రితం ప్రజల త్రాగునీటి సౌకర్యార్థం వేసిన బోరుకు గేట్ వాల్ బిగించి వ్యవసాయం చేసుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బి.కొత్తకోట మండలం,మొర్రోళ్లపల్లె గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ జి.వి.పల్లవికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం మా గ్రామ తాగునీటి అవసరాలకు అధికారులు బోర్ వేశారని,అయితే మా గ్రామానికే చెందిన ఎం.పాపన్న కుమారుడు ఎం.సోమశేఖర్ అనే వ్యక్తి నీరు సరఫరా చేసే పైపుకు గేటు వాల్ అమర్చి తన పొలంలోకి నీరు తరలిస్తున్నారన్నారు.ఆ నీటితో తన పొలంలో మొక్కజొన్న,మిరప పంట ఆవులకు గడ్డిసాగు చేస్తున్నారన్నారు.ఈ విషయంపై తాము అతనిని ప్రశ్నించగా మీకు ఇష్టం వచ్చింది చేసుకోండని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారన్నారు.గతంలో సైతం ఇలాగే ఒకసారి అధికారులకు ఫిర్యాదు చేయగా అప్పుడు వారు గేట్ వాల్ తొలగించారన్నారు.అయితే సదరు వ్యక్తి అధికారుల ఆదేశాలను భేఖాతరు చేసి గేట్ వాల్ ని అమర్చారన్నారు.దీంతో గ్రామస్తులు నీరు చాలక ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ విషయంపై స్పందించి సోమశేఖర్ ఏర్పాటు చేసిన గేట్ వాల్ తొలగించి,ప్రజలకు నీటి కొరతను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గ్రామస్తులు ఇబ్బంది పెడుతున్న సోమశేఖరపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మొర్రోళ్లపల్లె ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గుంతూరు రామాంజి రెడ్డి జన్మదిన వేడుకలు

### - చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:**మదనపల్లె పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీలో తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోటకు చెందిన గుంతూరు రామంజి రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన సతీమణి భువనేశ్వరీ రెడ్డి,కుమార్తె మౌనిత రెడ్డిలు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు అనవసరపు ఖర్చులు తగ్గించి,సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు.చైతన్య సర్వీస్ సొసైటీలో చిన్నారులు,వృద్ధులకు సౌకర్యాలు బేషుగ్గా ఉన్నాయని కితాబునిచ్చారు.అనంతరం చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ గుంతూరు రామాంజి రెడ్డి పుట్టినరోజు వేడుకలు తమ సంస్థ నందు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.గుంతూరు కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మా సంస్థకు సహాయ,సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

**కె.వి.పల్లి మేజర్ న్యూస్:** కె. వి. పల్లి మండలం, సొరకాయల పేట గ్రామం రైతు సేవ కేంద్రం నందు సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు సేవా కేంద్ర సిబ్బంది ప్రవీణ్ కుమార్ తెలిపారు. రైతులకు 40 శాతం సబ్సిడీ లో భూమికి సంబంధించిన పాత్ర మరియు ఆధార్ కార్డుతో పాటు దగ్గర్లోని ఫోను తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఓటిపి వస్తుంది అని దాని ప్రకారం బయటకు ఉత్తమ కాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 30 కేజీల బస్తా 1710/- రూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్నట్లు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పల్లి సర్పంచ్ కృష్ణయ్య, విశ్వనాథరెడ్డి, చలపతి, జయన్న మరియు రైతులు పాల్గొన్నారు.



# దొంగ రేషన్ బియ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారితో సీఐ కుమ్మక్కు!

### -అక్రమ రేషన్ బియ్యాలు పట్టుకోవడం ఎందుకు వదిలేయడం ఎందుకు ?
### -అవినీతి అంతమొందిస్తాం అన్న కూటమి ప్రభుత్వం!
### -అవినీతికి దాసోహం అవుతున్న ప్రభుత్వ అధికారులు!



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలో గత మే నెల 11వ తారీఖున రేషన్ బియ్యాలు అక్రమంగా నిలువ చేసి రవాణా చేస్తున్నారని సమాచారంతో పీలేరు పోలీసులు చాకచక్యంగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు బియ్యం లోడు చేసిన లారీలను వారితోపాటు రవాణా చేస్తున్న వారిని కూడా తరలించడం జరిగింది వారిని సాయంత్రం వరకు స్టేషన్ లో పెట్టుకుని సివిల్ సప్లై అధికారులకు సమాచారము ఇవ్వకుండా వారిని ఎందుకు వదిలేయాల్సి వచ్చిందని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ జిల్లా రెవెన్యూ అధికారి నీ ప్రశ్నించడం జరిగింది సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో పాల్గొని జిల్లా రెవెన్యూ అధికారికి ఈ విషయం పైన సమగ్ర విచారణ జరిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతిని అంతమొందిస్తాం అని చెప్పుకుంటున్న ఇలాంటి కొంతమంది అధికారులు అవినీతికి దాసోహమై ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న పరిస్థితి ఇక్కడ ఉంది పీలేరులో పనిచేస్తున్న సిఐ యుగంధర్ అక్రమ రేషన్ బియ్యం రవాణా చేస్తున్న వారితో కుమ్మక్క కాకపోతే ఎందుకు పోలీస్ లు పట్టుకున్న బియ్యాన్ని సీజ్ చేసి సివిల్ సప్లై అధికారులకు అప్పగించలేదు ఒక్కసారి ఆలోచిస్తే అందరికీ అర్థమవుతుందని ఆయన డిఆర్ఓ కు వివరించడం జరిగింది ఈ విషయంపై స్పందించిన డిఆర్ఓ సంబంధిత అధికారులకు తెలియజే విచారణ చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ రెడ్డి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు షైనింగ్ స్టార్స్ అవార్డులు దోహదం చేస్తాయి

### -పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వెన్ను తట్టి ప్రోత్సహించాలి
### -జిల్లాలో 221 మందికి సైనింగ్ స్టార్ 2025 అవార్డు ప్రధానం
### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి






**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు షైనింగ్ స్టార్స్ అవార్డులు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని సుధా ఈవెంట్స్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా యంత్రాంగం మరియు విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పదవ తరగతి మరియు 12వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డుల ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరందరూ మీ భావాలను పంచుకుంటున్న ప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపించిందన్నారు.అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన పిల్లలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొంది జీవితంలో మరొక స్థాయికి మీరు ఎదిగారని చెప్పారు.

**ఉన్నతికి దోహద పడిన ప్రతిభా అవార్డు**

కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఇక్కడ మాట్లాడుతూ ఉంటే వారి మాటల్లోని సంతోషం నా 12వ తరగతి అయిపోయినప్పటి గత జ్ఞాపకాలు, నేను అనుభవించిన సంతోషం గుర్తొచ్చాయి. 2002లో ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి రాష్ట్రం హైదరాబాదులో అప్పటి మరియు ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆరోజు ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థులలో నేను ఒకడిని అన్నారు. అవార్డు అందుకున్న రోజు నేను కూడా ఐఏఎస్ ఆఫీసర్ అవుతానని అనుకోలేదు. ప్రతిభ ఉన్నప్పుడు మనం ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలి. అప్పుడే ఖచ్చితంగా చేరుకుంటాము. మా అమ్మ నాన్న చదువుకోలేదు. కానీ నన్ను చదివించారు. ప్రతిభా అవార్డు తీసుకున్నాను, దాంతోపాటు స్కాలర్షిప్ కింద 12,500 రూపాయలు పొందాను. ఆనాడు ఎంసెట్ ద్వారా ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వస్తే.. అక్కడ కట్టాల్సిన ఫీజు 5వేల రూపాయలు. హాస్టల్ ఫీజు మరొక రూ.7200లు. ఆ సంవత్సరం మొత్తం ఫీజులు నా స్కాలర్షిప్ తో సరిపోయి నేను చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడింది. అనంతరం అన్నమయ్య జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 185 మంది 10వ తరగతి విద్యార్థులకు మరియు అత్యుత్తమ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు, మెడల్, ధ్రువీకరణ పత్రం లను జిల్లా కలెక్టర్ మరియు ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు. అంతకు ముందుగా షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో తమ మనోభావాలను పంచుకొని... ప్రతిభ గలిగిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించడంతోపాటు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి, డీఈఓ సుబ్రహ్మణ్యం, కళాశాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఇండ్లూరి రెడ్డి రహిత్యకు అభినందనలు**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 596/600 మార్కులు సాధించిన రాజంపేట రాజు హై స్కూల్ విద్యార్థి ఇండ్లూరి రెడ్డి రాహిత్య కు మెడల్ ప్రశంసా పత్రం నగదును కలెక్టర్ చామకూరి శ్రీధర్ అందజేశారు. రాయచోటి లోని విష్ణు ఈవెంట్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు.





# శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట స్థలం కోసం పంచాయతీ ఈవోకు వినతిపత్రం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : హిందూ సామ్రాజ్య స్థాపన దివాస్ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిశక్తులైన సందర్భంగా ఈరోజు చత్రపతి శివాజీ వేషధారణలో మరియు అమ్మవారి వేషధారణంతో నగరంలో పంచాయతీలోరైల్వేకోడూరు అసెంబ్లీ బిజెపి కన్వినర్ గడ్డం చెంగల్రాజు గోమాత సంరక్షణ పాడిపంటలు పరిశ్రమలు వారి సహకారంతో,సనాతన భారతదేశంలో పవిత్ర హైందవ ధర్మానికి తీవ్రమైన విఘాతం కలిగి, విదేశీ దురాక్రమణదారుల చేతుల్లో హిందూ ధర్మం, హిందూ మహిళలు నలిగిపోయే భయంకరమైన పరిస్థితులలో వీరుడిలా లేచి నిలబడి, హైందవ ధర్మాన్ని భారతదేశ మంతట పునః స్థాపితం చేసి, చక్రవర్తిగా పట్టాభిషేకం చేసుకున్న ధీరుడు ఈరోజును (1674,జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి) భారతదేశమంతా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం. హైందవ ధర్మ వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పట్టాభిషేకం జరిగిన రోజున జరిగే హిందూ సామ్రాజ్య దినోత్సవంలో మనందరం పాల్గొని హైందవ ధర్మరక్షణలో మనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తాం. చత్రపతి శివాజీ పటాలతో టోల్గేట్ వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం మొదలుకొని హీరో హొండా షోరూం వద్ద తిరిగి, బలిజపల్లి గంగమ్మ తల్లి దర్శనం పొంది తిరిగి మొదలై ఆంజనేయ స్వామి వద్ద ముగింపు మధ్యలో పంచాయతీకార్యాలయం వరకు సంప్రదాయబద్ధంగా పోయి పంచాయతీ ఈవో కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. మనం జరుపుకునే హిందూ సామ్రాజ్య దివాస్ రైల్వేకోడూరులో సమరసతసేవ ఫౌండేషన్, విశ్వహిందూ పరిషత్, హైందవ శక్తి, గోమాత చారిటబుల్ ట్రస్ట్, రాష్ట్రీయ హిందూ వాహిని, వివిధ హిందూ క్షేత్రాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వేకోడూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, సురేష్ రాజు, కనిగలుపుల శ్రీనివాసులు, కుప్పాల జ్యోతి, కిరణ్, బీజేపీ మండల అధ్యక్షుడు సాయం శ్రీధర్, మాజీ మండలాధ్యక్షుడు బాల, కాలప్పగారిరాము ,సుబ్బారావు, చలపతి, సంతోష్, సాయి మొదలగు బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# మంగంపేట ఇళ్ల నిర్వాసితులకు అండగా ఉండి పరిహారం అందిస్తాం

### బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండల పరిధిలోని ఏపీఎం డిసి మంగంపేట ఇళ్లకు సంబంధించి కొంతమందికి పరిహారం ఇవ్వలేదని పూర్తిగా రాజకీయ కుట్ర కోణంలో ఇళ్లకు ఇంటి స్థలాలకు ఏపీఎండిసి సంస్థ ఎటువంటి పరిహారం ఇవ్వలేదని సీనియర్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు, సోమవారం ఓబులవారిపల్లి మండలం పరిధిలోని మంగంపేట కాపుపల్లి వద్ద ఉన్న చిన్న చిన్న బిల్డింగులు నిర్మించుకున్నారని పూర్తిగా ఆ బిల్డింగులు ఏపీ ఎం డి సి సమస్త ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ఆయన అన్నారు. వీటి వివరాలు సేకరించి బాధితులకు సమస్త నుంచి ఆర్థిక సహాయం వచ్చేలా న్యాయం చేస్తామన్నారు అదేవిధంగా కొంత కాలంగా పరిహారం విషయంలో జాప్యం జరుగుతుండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించి అర్హుల కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా చూస్తామన్నారు, అదేవిధంగా మీ వద్ద ఉన్న ఇంటి స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి నాకు వినతి పత్రంరూపంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో అన్నమయ్య జిల్లా డిఐ ఈపిసి కోఆర్డినేటర్ జిల్లా ఎమ్మెస్ ఎం ఇ మెంబర్ గల్లా శ్రీధర్ సీనియర్ నాయకులు ,గల్లా శ్రీనివాసులు, గడ్డం చెంగల్ రాజు, పులపత్తూరు రామసుబ్బారెడ్డి ,ఓబులవారిపల్లి మండల బిజెపి అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి,గల్లారమణ బాధిత రైతులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించేది లేదు

### టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి, సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరులో మహిళలు భారీ ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సయ్యద్ మెహతాజ్ బేగం డిమాండ్ చేశారు.ఆమె వెల్లడించిన ప్రకారం అమరావతిలో భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో మహిళా రైతుల పట్ల జరగిన అసభ్య వ్యాఖ్యలు, మర్యాదలేని వ్యాఖ్యానాలు మహిళల శీలాన్ని హననం చేసే స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్రంలో బీసీ, ఎస్సీ వర్గాలను తీవ్రంగా అవమానించారని మండిపడ్డారు.శాతవాహనుల రాజధానిగా ప్రసిద్ధిగాంచిన అమరావతిపై, ఆచార్య నాగార్జునుడి వంటి ప్రపంచగురువులు విశ్వవిద్యాలయం నడిపిన పవిత్ర భూమిపై జగన్ చేస్తున్న దుష్ప్రచారం విడ్డూరంగా ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.సాక్షి ఛానల్లో జరిగిన డిబేట్‌లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఒక జర్నలిస్టు ముసుగులో వ్యక్తి చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇది తెలుగు మహిళల పై చేసిన దుర్వాక్యప్రయోగంగా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం



చేసిన పార్టీకి ఇంకా బుద్ధి రాలేదంటే ప్రజలపై ఎంత అవమానం చేస్తున్నారో స్పష్టంగా తెలుస్తోందని మెహతాజ్ బేగం వ్యాఖ్యానించారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన జర్నలిస్టు రామరాజు, యాంకర్ కొమ్మినేని శ్రీనివాసులు పై కఠిన చర్యలు తీసుకోవాలి అని స్థానిక రైల్వే కోడూరు మండలంలోని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పుష్పలత, నాగమణి, సౌభాగ్యవతి, చిన్నమ్మ తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు లేదు

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రెడ్డివారి పల్లి పంచాయతీ నడిమి రాజు గారి పల్లి హరిజనవాడకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉంది ప్రభుత్వాలు మారుతున్న మా తలరాతలు మారలేదని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు ఎన్నో ఏళ్లుగా రోడ్డు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియ జేసిన ఎవరు పట్టించుకోవడంలేదని వారు పేర్కొంటున్నారు నిత్యం గ్రామం నుంచి జాతీయ రహదారిలో కి రావాలంటే అనేక ఇబ్బందులు పడక తప్పడం లేదని చెబుతున్నారు రహదారి మొత్తం గుంతలమయమై పోయింది దారిలో ఉన్న కంకర తేలిపోయి రాళ్లు బయటపడ్డాయి దీంతో రహదారిలో ద్విచక్ర వాహనాలు ఆటోలు వెళ్లాలంటే నరకం అనుభవించాల్సిందని తెలియజేశారు అత్యవసరమైతే గ్రామంలోకి వాహనాలు రావడంలేదని చెబుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ నాగిరెడ్డి గారి పల్లె ప్రాథమిక పాఠశాల అనుకుని గత ప్రభుత్వంలో ఇంకుడు గుంతలు తీశారు పనులు చేయకుండా అలాగే వదిలేశారు విద్యార్థులు ఆదమంచి అడ్డుగా వెళితే ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది గుంతలు తీసిన వెంటనే పనులు చేసి ఉంటే బాగుండేదని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు పనులు చేయకుండా అలాగే వదిలేయడంతో రహదారిలో పోయే ద్విచక్ర వాహనాలు ఆటోలు ఆదమర్చి నడిపితే గుంతలో పడే అవకాశం ఉంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల పూడ్పించాలని పలువురు కోరుతున్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మూర్తికు గుత్తేదారుల అభినందనలు

### రైతులకు అనుకూలంగా ఆవుల సంత జరపడానికి నిర్ణయం తీసుకుంటాం

**పీలేరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు రైతుమార్కెట్ యార్డ్ యార్డ్ చైర్మన్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామ్మూర్తి కు పట్టణం లోని గుత్తేదారులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ ను కలిసి శాలువాలు, పూలమాలతో అందరూ కలిసి అభినందించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ గతంలో ఆవుల సంత పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులు వ్యాపారస్తులకు అనుకూలంగా జరిగేదని ఎక్కడెక్కడ నుంచో రైతులు వచ్చేవారని అన్నారు.ప్రతి ఆదివారం గొర్రెల సంత లాగా వారంలో ఒకరోజు రైతులను సంప్రదించి ఆవుల సంత కూడా పునః ప్రారంభిస్తామని ఆయనతెలిపారు.ప్రతిఆదివారం మధ్యాహ్నం వరకు గొర్రెల సంత జరుగుతుందని, మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఆవుల సంత జరిగేదని దాంతో రైతులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలా కాకుండాఆదివారంగొర్రెలసంత సాయంత్రం వరకుజరపడంతో పాటు వారంలో ఒకరోజు రైతులకు అనుకూలంగా ఆవుల సంత కూడా జరపడానికి రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు.



# వైసిపి నేతలకు మహిళలంటే చులకన

## ఒక పథకం ప్రకారం అమరావతి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయడానికి ఇలాంటి సంఘటనలు – పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్** : రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మహిళలంటే చులకన భావన అందుకే వారు చానల్లో నీసిగ్గుగా మహిళల పట్ల మాట్లాడడం చాలా దారుణమైన విషయమని అన్నారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి కోటమే ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న తరుణంలో నూతన పెట్టుబడులు పారిశ్రామికవేత్తలు విద్యాసంస్థలు యూనివర్సిటీలు అమరావతి లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు




వస్తున్న తరుణంలో ఒక పథకం ప్రకారం అమరావతి ఇమేజ్ ని దెబ్బతీయాలని కుట్రలో భాగంగానే వైసీపీ ఛానల్లో ఇలాంటి చెత్త విశ్లేషణలు చేయడం దానిని జగన్మోహన్ రెడ్డి సమర్ధించుకోవడం ఆయన నైజానికి ఇది ఒక నిదర్శనం ఎందుకంటే ఇప్పటికే మనం చూసాం తల్లిని చెల్లిని ఎలా ఇబ్బంది పెట్టాడు వారు బహిరంగంగానే వీరిని విమర్శించిన తీరును మనం గమనించాం ఈ మధ్యకాలం లో గంజాయి బ్యాచ్ ని పరామర్శించడం లాంటివి కార్యక్రమాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో కొచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడి ప్రజాస్వామ్యం విలువలు పాటిం చాలని వారు అన్నారు ఈ డిబేట్లో పాల్గొన్న వారి ఇరువురిని కఠినంగా శిక్షించాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.

# నందలూరు వాసికి ప్రతిభా అవార్డు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం అరవపల్లె గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ ఇమ్రాన్ మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి నందుకు ఉత్తమ ప్రతిభా అవార్డుకు ఎంపి కయ్యారని విద్యార్థి తండ్రి ఉపాధ్యాయుడు షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్స్ 2025 పేరిట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మహతి ఆడిటోరి యం లో సోమవారం ఏర్పాటు చేసిన అభి నందన సభలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, రెవెన్యూ మంత్రి మరియు తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి ఏ.సత్యప్ర సాద్,తిరుపతి,సత్యవేడు,చంద్రగిరి ఏం.ఎల్.ఏ. లు ఏ.శ్రీని వాసులు, కె.ఆది మూలం, పి.వి.ప్రసాద్ తదితరుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పతకం, ఇరవై వేల రూపాయలు చెక్కు అందుకు న్నారు. ఈ సం దర్భంగా అవార్డు గ్రహీత ఇమ్రాన్ మాట్లా డుతూతానునందలూరుప్రతిభా స్కూల్లో ప్రాథమిక విద్య, ఆల్విన్ మౌంట్ కార్మెల్ స్కూల్లో మాధ్యమిక విద్య తిరుపతిశ్రీధర్ అకాడమీకళాశాలలోఇంటర్మీడియట్ విద్యను అభ్య సించినట్లు ప్రస్తుతం విట్అమరావతి లోబి.టెక్.మొదటి సంవత్స రంలోప్రవేశం పొందినట్లుతెలిపారు. ఈసందర్భంగా ఇమ్రా న్ ప్రతిభాపాటవాలుపట్ల మం డల ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# యోగా ప్రతి ఒక్కరికి దినచర్యలో భాగం కావాలి

## ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం – యోగ సాధన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



**వీరబల్లి ,మేజర్ న్యూస్ :** యోగ ప్రతి ఒక్కరికి దినచర్యలో ఒక భాగం కావాలని మండల టిడిపి అధ్యక్షులు ఎం .భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. యోగా సాధన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పని ఒత్తిడి కి గురవుతున్నారని ఈ ఒత్తిడికి యోగ ఒక దివ్య ఔషధం లాంటిదని ఆయన తెలియజేశారు. యోగా సాధన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తో పాటు తహసిల్దార్ వెంకటేష్ , ఈఓపిఆర్ డి రామచంద్రారెడ్డి, మెడికల్ ఆఫీసర్ మనీషా తదితర అధికారులతో పాటు టిడిపి నాయకులు నేతి రమేష్ బాబు ,ధర్మారెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, రమణ నాయుడు,లక్ష్మిరెడ్డి, భాస్కర్ రాజు, మల్లికార్జున యాదవ్, నాగప్ప నాయుడు , బిజెపి నాయకులు నరేంద్ర గౌడ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నేతి రామ్మో హన్‌చలపతి,సాయిరాజు,గురుమహేష్‌రెడ్డి,రామ్మోహన , పవన్ కళ్యా ణ్ ,రమణ ,నాని యోగా శిక్షకులు ,పలు శాఖల అధికారులు, ఉద్యో గులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. అం తకుమునుపు వీరబల్లి బస్టాండ్ రోడ్ నుంచి ఉన్నత పాఠశాల మైదా నం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం వంటి నినా దాలతోహోరెత్తించారు. యోగఅనంతరంఅల్పాహారంఏర్పాటు చేశారు



# వైద్యులు బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో సోమవారం వైద్యులు బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో యోగా పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై అవగాహన అలవర్చుకొని ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మరిన్ని ఆరోగ్య సూత్రాలను పొంద వచ్చునని ఆమె సిబ్బందికి తెలియజేశారు. దాదాపుఅర్ధగంట పాటు ప్రభుత్వ సిబ్బందితో వైద్యసిబ్బందితో యోగా నిర్వహించారు. దేశ ప్రధానినరేంద్రమోడీ,రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈకార్యక్రమాలనుచేపట్టినట్లుఆమె తెలిపారు. అంతేకాకుండాకార్యక్రమంలోహాస్పిటల్ సిబ్బ ంది మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# రెండు కార్లు ఢీ : స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



**పుల్లంపేట,మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం కడప చెన్నై నేషనల్ హైవే నందు సీతారాంపేట బ్రిడ్జి పైన తుఫాన్ వాహనాన్ని బలంగా వెనక వైపు నుంచి బలెనో కార్ ఢీకొనడం వల్ల కారులో ఉన్నవాళ్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారులో ప్రయాణించేవారు తిరుపతిలో వారి సొంత పనిమీద వెళ్లి కడపకు తిరిగి వస్తున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది వెంటనే పుల్లంపేట పోలీసులు వారు సంఘటన స్థలానికి చేరుకొని భారీగా వాహనాలు నిలబడటం వల్ల ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం లోని శ్రీ సౌమ్యనాథ స్వామిఆలయంనందుసోమవారం యోగా ంధ్ర కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు వచ్చిన మండల అధికారులు, సచివాలయం సిబ్బంది మరియు డ్వాక్రా సంఘాల మహిళలుతో యోగా గురు రాజా చారి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.ఇ టి. లు చేత యోగా చేయిం చడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు అనంతరం ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు యోగ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను స్లొగన్స్ ఇస్తూ భారీ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. యోగ అనేది దినచర్యలో భాగంగా ప్రజలు చేయాలని దాని ద్వారా శారీరక మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని ఎం పీడీవో అన్నారు. యోగ ఆసనాలు వేయడం ద్వారా శారీరకంగా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అలాగే మానసిక ప్రశాంతతకు ఇది ఒక ఆయుధం లాంటిది అని తహసిల్దార్ పుల్లారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, డిఆర్డిఏ అధికారులు, ఉపాధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజలు పోలీసులు మధ్య సత్సంబంధాలు ఉండాలి : ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి

**నందలూరు మేజర్న్యూస్:** ఫ్రెండ్లీ పోలీస్ అనే విషయం పైన నందలూరు మండల ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి అవరపల్లిలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం లోని యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు పోలీస్ వారి సేవా అందించడంలో ముందు ఉంటారని అన్నారు. అందులో భాగంగా ఎస్ ఐ మాట్లాడుతూ యువత చదువు వైపు దృష్టి చూపు చూపిత భవిష్యత్తు కు మంచి పునాది వేసుకోవాలని తెలిపారు. మండలంలో ఎక్కడైనా అవాంఛిత సంఘటనలు జరిగినా, గొడవలు జరిగిన, మద్యం సేవించి ఇబ్బందులు కల్గించే వారు ఉన్న పోలీస్ లకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు. మండలంలో అందరూ ప్రశాంతంగా జీవించాలంటే ప్రజలు పోలీస్ మధ్య సత్సంబంధాలు ఉండాలి అని అన్నారు. నందలూరు ఎస్.ఐ. ఫోన్ నెంబర్ ము



అందరూ దగ్గర ఉంచుకోవాలని ఎక్కడ చిన్న తపిడం జరిగిన జరిగిన మాకు తెలియజేస్తే వాటిని నివారించడని వీలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ మోసెస్, కానిస్టేబుల్ లు ,యువకులు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతారామ,లక్ష్మణల స్థిరబింబ ప్రతిష్ఠాపన మహోత్సవం





– హాజరైన టిడిపి నాయకులు రాటకొండ బాబురెడ్డి,శ్రీరామ్ చినబాబు

**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని రామసముద్రం మండలం,కమ్మవారిపల్లె నందు శ్రీ సీతారామ,లక్ష్మణ,ఆంజనేయ స్వామివార్ల స్థిరబింబ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి,తెలుగు యువతరాష్ట్రఅధ్యక్షులుశ్రీరామ్ చినబాబులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ శ్రీరాముడి చూపిన ధర్మమార్గంలో ప్రజలు నడవాలని,ఆయన పాలన నేటి పాలకులకు ఆదర్శమని కొనియాడారు.శ్రీసీతారాముల కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజల సుభిక్షంగా ఉండాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలోచలపతి నాయుడు,సర్పంచ్ఇంజంవెంకటరమణ,తెలుగుయువ తనాయకులుమహబూబ్‌ఖాన్,బీజేపీ యువ నాయ కులు శ్రీకాంత్,శ్రీనివాసులుగ్రామప్రజలు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి... సిఐటియు డిమాండ్



**రాజంపేట మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో అన్యాయంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయం ఆవరణంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసి ఈ సందర్భంగా చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో పని చేసినటువంటి కార్మికులను అన్యాయంగా తొలగిం చడం దుర్మార్గమన్నారు ప్రధానంగా ఈ రాష్ట్రానికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఒక గుండెకాయ లాంటిది అట్లే ఎంతోమంది త్యాగాల ప్రాణాలు అర్పించి తెచ్చుకున్నటువంటి ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రైవేటు వ్యక్తులకు కట్ట పెట్టాలని గత ఐదు సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తుంటే అక్కడ కార్మికులు అంత ఐక్యమై ఫ్యాక్టరీని కాపాడాలని వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమం చేస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం పట్టించుకునే పాపనుబోలా ఇప్పుడు ప్రభుత్వం గతంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఇది ఆంధ్రుల హక్కు అని ఈ ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు దానం చేయమని చెప్పేటువంటి ప్రభుత్వం ఈరోజు అధికారం చేపట్టాక కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ జపం చేస్తుంది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించిన కార్మికులను విద్యులకు తీసుకోవాలా అట్లే ఫ్యాక్టరీనిప్రభుత్వమేనడపాలఅట్ట లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు సిద్ధమైతామని హెచ్చరిస్తున్నాంఈకార్యక్రమానికి మద్దతు నిస్తూపాల్గొన్నరైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళమణి.మున్సిపల్‌వర్కర్స్ యూనియన్‌జిల్లాప్రధానకార్యదర్శిపివి రమణ. ప్రసాద్.ఓబయ్యఆటోవర్కర్స్ యూనియన్ నాయకులుషాదక్‌భాషా.రాజామల్లారపుగురవయ్య సురేష్.రమణతదితరకార్మికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమం

– యోగ ప్రాముఖ్యతను తెలియజేసిన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీపరిధిలో ఏపీ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యోగాంధ్రా కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులోభాగంగావైద్యులువైద్య సిబ్బంది యోగాసనాలువేశారు.ఈసందర్భంగా మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి రోజు యోగా చేస్తే ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్రపంచదేశాలకుయోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానిదేన న్నారు. ప్రతిఒక్కరూయోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు.అదేవిధంగాయోగ ప్రాముఖ్యత, కలిగే ప్రయోజనాలను వివరించారు.



## ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న సాసవల చిన్నమ్మ కథ

– సహకరించిన పురం సహదేవపై ప్రశంసల వర్షం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానంలో కొరముట్ల (బీజేపీ) వెంకటేష్,డాక్టర్ రామచంద్ర నాయుడుల ఆధ్వర్యంలో మహా భారత యజ్ఞం ముగింపు దశకు చేరుకుంది.ఇందులో భాగంగా ఆదివారం రాత్రి 3వ వార్డుకు చెందిన చేనేత నాయకులు పురం సహదేవ సహకారంతో సాసవల చిన్నమ్మ కథను ప్రదర్శింపజేశారు.ఈ నాటకంలో పాత్రధారులైన కళాకారులు తమ ప్రదర్శనతో ప్రజలను మంత్రముగ్ధులను చేశారు.ఈ నాటకాన్ని తిలకించడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడం విశేషం.ఈ సందర్భంగా పురం సహదేవ మాట్లాడుతూ సాసవల చిన్నమ్మ కథ ఎంతో ప్రసిద్ధిగాంచిందని,ఈ నాటకాన్ని తిలకిస్తే పుణ్యం లభిస్తుం దన్నారు. సాసవల చిన్నమ్మ కథ నాటకాన్ని కళాకారులు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని కితాబునిచ్చారు.ఈ నాటకానికి తన సహకారం అందించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నాటకాలు, హరికథలు భారతసంస్కృతి,సాంప్రదాయాలలోభాగమన్నారు.కావున కళాకారులను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగాబిజెపివెంకటేష్,డాక్టర్‌రామచంద్రనాయుడుల ఆధ్వర్యంలో మహాభారత యజ్ఞం ఎంతో అద్భుతంగా జరిగిందని కొనియాడారు. అనంతరం భారతం కమిటీచే పురం సహదేవను ఘనంగా సన్మానించారు.భారతం కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం,మల్లే నాయక్, సుజాతమ్మ,పురాణంనాగశేషమ్మ,గోపమ్మ,ప్రజలు,కళాకా రులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ పాలఏకరి కువైట్ అధ్యక్షుడిగా కొండామర్రి శ్రీహరి నాయుడు

– శుభాకాంక్షలు తెలిపిన టిడిపి,పాలఏకిరి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పాలఏకిరి సంఘం విభాగాలలో ఒకటైన ఎన్ఆర్ఐ పాలఏకరి కువైట్ విభాగం అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన కొండామర్రి శ్రీహరి నాయుడు నియమితులయ్యారు.సోమవారం తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సాధికారసమితి,పాలఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో బీసీల పక్షాన నిలబడి,వారి సంక్షేమం,పరిరక్షణ కోసం పోరాడి,అండగా నిలిచేందుకు ఆయనను ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షులుగా నియమిస్తున్నా మని తెలిపారు.బాధ్యతలు నిర్వర్తించడంలో రాష్ట్ర నాయకత్వం సంపూర్ణ సహాయ,సహకారాలు శ్రీహరి నాయుడుకు ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం కొండామర్రి శ్రీహరి నాయుడు మాట్లాడుతూ ఎన్ఆర్అ పాలఏకరి కమిటీ కువైట్ అధ్యక్షులుగా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం బిసి విభాగం ఆదేశాలమేరకుతనకుఈబాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి,పాల -ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడుకు ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. తనకుఅప్పగించినబాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పాలఏకిరల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈసందర్భంగాహరిప్రసాద్ నాయు డుకు పాలఏకరి సంఘం నాయకులు,పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## యువతకు శాపంగా మారిన ఐపీఎల్ మ్యాచులు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** యువతకు శాపంగా మారిన ఐపీఎల్ మ్యాచ్లను వెంటనే రద్దు చేయాలి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ డిమాండ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రతి ఏర్పాటు చేస్తున్న ఐపీఎల్ మ్యాచులు యువతకు శాపంగా మారుతున్నాయి, ఈ ఐపీఎల్ వల్ల బెట్టింగ్ లో బాధపడుతూ వాటి వల్ల ప్రాణాలపై తెచ్చుకుంటూ కుటుంబాలను వీధిలో పాలు చేస్తున్నారు అంతేకాకుండా వారి యొక్క ప్రాణాలు కూడా తీసుకుంటు న్నారు ఈ ఐపిఎల్ మ్యాచులు వారి యొక్క స్వార్థం కోసం బిజినెస్ ను పెంచుకోవడం సంపాదించుకోవడం తప్ప మరొకటి కాదు వీటిని నమ్ముకుని యువత వాటిపై పిచ్చితో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఈ ఐపీఎల్ లో జరుగుతున్నబెట్టింగులను వెంటనే అరికట్టాలని యువతకు ప్రభుత్వమే అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు యువతను ప్రాణాలను అరిస్తున్న ఇలాంటి మ్యాచ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు ,మేము క్రీడలకు వ్యతిరేకం కాదు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య, ఏఐవైఎఫ్ మండల నాయకులు పాలతోటి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మంచి వేరుశనగ విత్తనాలను ఎంపిక చేసుకోవాలి




- రైతులు మామిడి తోపాటు పసుపు అల్లం సాగు చేయాలి
- ఉద్యాన కళాశాల అధ్యాపకురాలు ముకుంద లక్ష్మి, డాక్టర్ హెచ్ పి మీనా
- ఘనంగా "వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం"

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామపంచాయతీ లో కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఎల్ ముకుంద లక్ష్మి మాట్లాడుతూ మామిడిలో అంతర పంటలైన పసుపు, అల్లం సాగు చేయాలని అలాగే ఒక సంవత్సరంలో రెండు సార్లు కాపుకు వచ్చే రాయల్ స్పెషల్ (పునాస) రకం మంచి ఫలితాలు ఇస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా భారత నూన గింజల పరిశోధన స్థానం హైదరాబాదు నుండి డాక్టర్ హెచ్ .పి.మీనా మాట్లాడుతూ రైతులు మంచి నాణ్యమైన వేరుశనగ విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. అలాగే మంచి దిగుబడులు కూడా సాధించి, మంచి ఆహార ఉత్పత్తులను కూడా పెంపొందించాలి. ఉదాహరణకు వేరుశనగలు చిక్కిలు వేయడం, గానుగ ఆడించి నూనె తీసి అమ్మడం, వేరుశనగ పొడి అమ్మడం, అలాగే విత్తనోత్పత్తి చేయడం ద్వారా నాలుగైదు రేట్లు లాభాలు వస్తాయని తెలిపారు. అలాగే డాక్టర్ వి శిల్పకళ కెవికె శాస్త్రవేత్త మాట్లాడుతూ వేరుశనగలు కొత్త రకాలైన టి. సి.జి. ఎస్ – 16 94, కె–1812, గిరీనార్–4,5 రకాలు, అలాగే కందిలో ఎల్.ఆర్.జి 105 వంటి కొత్త రకాలు సాగు చేయాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల గురించి ముఖ్యంగా డ్రోన్ పైన ఇచ్చే సబ్సిడీ గురించి వివరించి చెప్పడం జరిగినది. అనంతరం డి.ఆర్.సి.ఏ.డి. ఏ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతు సోదరులు రైతు ఉత్పత్తిదారులసంఘంగాఏర్పాటుచేసుకొని సంఘముల ద్వారావచ్చేప్రయోజనాలగురించిరైతు సోదరులకువివరించిచెప్పడంజరిగింది.ఈ కార్యక్రమంలోప్రశాంతి,సేవాకేంద్రంసిబ్బంది ముకుందర్, మల్లికార్జున, ఏ.పీసీ.యన్.ఎఫ్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలు పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- మదనపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శివశంకర్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** 2025 ఖరీఫ్ సీజన్ కుగాను వేరుశనగ విత్తనపు కాయలు 40 శాతం సబ్సీడిపై రైతులకు పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేడు అనగా మంగళవారం నిమ్మనపల్లి మండల కేంద్రం నందు ఉదయం 8 గంటలకు,మదనపల్లి రూరల్ మండలం పెంచుపాడు నందు ఉదయం 10 గంటలకు,రామసముద్రం నందు 11 గంటలకు వేరుశనగ విత్తనపు కాయలు పంపిణిని ప్రారంభిస్తారని మదనపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శివ శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో వేరుశనగ విత్తనపు కాయలను కె –6 రకం మదనపల్లి మండలానికి 1185 క్వింటాళ్ళు,నిమ్మనపల్లి మండలానికి 305 క్వింటాళ్ళు నారాయణి 800 క్వింటాళ్ళు,రామసముద్రం మండలానికి కె6 రకం 1060 క్వింటాళ్ళు కలిపి మొత్తం నియోజకవర్గంలో 3350 క్వింటాళ్ళు కేటాయించడం జరిగిందని వివరించారు. ఇందులో 30కిలోలబస్తాకు1674 రూపాయలు రైతులు చెల్లించాలని,ప్రభుత్వంబస్తాకు సబ్సిడీ 1116 రూపాయలు చెల్లిస్తుందని వెల్లడించారు.

# నాగారపమ్మ తల్లి భక్తుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం పెద్దనేని కాలవ గ్రామపంచా యతీ బండ కాడ ఈడికి పల్లె నందు వెలిసిన శ్రీశ్రీశ్రీ నాగారపమ్మ తిరుణాల సందర్భంగా అమ్మవారి భక్తుడైన సుండుపల్లి మండల అగ్రహారంకి చెందిన శేఖర ఆచారి, వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా దాదాపు 3000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని నాగారపమ్మ భక్తుడు శేఖర ఆచారి అన్నారు.అలాగే ఈ అన్నదాన కార్యక్రమం చేయడం రెండవసారి అని, గత సంవత్సర తిరుణాల సమయంలో మొదటి సారి దాదాపు 2000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించినట్లు తెలిపారు.

# ఈఏపీసెట్ ఫలితాల్లో శ్రీ వికాస్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- తొలి ప్రయత్నంలోనే అత్యుత్తమ ర్యాంకులు కైవసం - కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ ఇ.శివశంకర్ హర్షం






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఈఏపీసెట్ –2025 ఫలితాల్లో పట్టణంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా సోమవారం కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ ఇ.శివశంకర్ మాట్లాడుతూ ఈఏపీసెట్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం.సుష్మలత 4,760,ఎస్.సోఫియా 6,043,ఎస్.రెడ్డి చేతన 8,887,ఎస్.మొహమ్మద్ సాదిక్ 13,752,పి.అమ్మాజాన్ 16,130,పి.శశాంక్ 18,444, డి.అనుష్క 18,850 ,వనజ 20,147,స్వప్న 21,092,కె.చంద్రకళ 21,207, ఎస్.కీర్తన 24,485,ఎస్.రెడ్డి హర్షిత్ 28,942,టి.కీర్తన 29,239, హెచ్.స్పందన 29,722 ర్యాంకులతో సత్తా చాటారన్నారు.కళాశాల ఏర్పాటు చేసిన తొలి సంవత్సరంలోనే అటు ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు,ఇటు ఈఏపీసెట్ నందు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు.విశాలమైన తరగతి గదులు,ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన మా ప్రత్యేకత అన్నారు.కావున పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను శ్రీ వికాస్ కళాశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని మరిన్ని వివరాలకు 9059313830,9441820067 అనే మొబైల్ నెంబర్లను,కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు

# శివాలయంలో అన్నదాన కార్యక్రమం

అనాధలకు అభాగ్యులకు ప్రయాణికులకు ఆకలి తీరుస్తున్న ఆలయధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని ప్రసిద్ధి చెందిన శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఆలయ ధర్మకర్త గుండ్రాతి. మహేశ్వరయ్య తెలిపారు.సోమవారం శివాలయంలో భక్తులకు అన్నదానం గావించారు. చింతకొమ్మదిన్నె మండలం తాటిగొట్ల గ్రామానికి చెందిన టక్కోలి నిహారిక దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు.పరమ శివునికి ప్రీతిపాత్రమైన ప్రతి సోమవారం కులమతాలకు అతీతంగా అన్నదానం ఉంటుందని చెప్పారు.ఆరోగ్యకరమైన, సాంప్రదాయక రాగి సంగటి, శనక్కాయల పచ్చడి భక్తులకు అన్నప్రసాదంగా అందజేస్తు న్నట్లు తెలిపారు. ఈ శివాలయాన్ని కీ.శే. వెంకయ్య స్వామి నిర్మిం చారని ఆలయ విశిష్టతను భక్తులకు వివరించారు. నర్మదా నదిలో లభించిన బాణ శివలింగాన్ని వారణాశిలోని కాశీలో జలాభిషేకం చేసి 2001లో ఇక్కడ ప్రతిష్టించడం జరిగిందన్నారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేయదలచిన భక్తాదులు 9490634189 అనే సెల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. అన్నదాత నిహారిక దంపతులకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారితీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏబి నిత్యానంద రెడ్డి, వై.కిరణ్ స్వామి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



# పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి నాయకుడు

- బర్నేపల్లి రవికుమార్‌కు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరామర్శ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పొలంలో పనులు చేసుకొంటున్న సమయంలో పాముకాటుకు గురై స్థానిక ఆనందబాబు అసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు నాయకులు బర్నేపల్లి రవి కుమారును సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరామర్శించారు.విజయభారతి విద్యాసంస్థ ఛైర్మెన్ డాక్టర్ ఎన్.సేతుతో కలసి ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు.అదేవిధంగా అన్ని వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.త్వరగా బర్నేపల్లి రవికుమార్ కోలుకుని ఆరోగ్యంగా బయటకు రావాలని ఆకాంక్షించారు.ఈపర్యటనలోతెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర సాధనకు అధికారులు కలసి రండి : దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుక బడిన తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్వర్ణాంధ్ర 2047 సాధనకు ఆరు మండలాల అధికారులు కలసి రావాలని కోరారు. సోమవారం తంబళ్లపల్లెలో జరిగిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తంబళ్లపల్లె నియోజ కవర్గం లో సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర, ప్రతి ఒక్కరికి పని, మహిళలకు రక్షణతో పాటు స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు సైతం తంబళ్లపల్లె అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కలసి రావాలని కోరారు. ఇప్పటికే తంబళ్లపల్లి అభివృద్ధిలో అధికారుల పాత్ర మరువలేనని భవిష్యత్తులో అధికార యంత్రాంగం సమిష్టి కృషితో మరింత ప్రోత్సాహకరంగా సహకరిస్తే పార్టీలు, ప్రాంతాలకతీతంగా అభివృద్ధిలో అగ్రస్థానాన తంబళ్లపల్లె నిలిపి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని ప్రోత్సహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుకు నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు తంబళ్లపల్లె అభివృద్ధి, సంక్షేమానికి అధికారులతో ఐకమత్యం, సమన్వయం తో ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని ఇందుకు మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామ్మూర్తి నాయుడు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామ్మూర్తి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుమండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ లు తెలిపారు. సోమవారంతంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డి, కార్యదర్శిగా కృష్ణమూర్తి,కోశాధికారిగాసుధాకర్ తోబాటు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీ జయచంద్ర రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీలో పార్టీ అభివృద్ధికికృషిచేస్తామనిహామీఇచ్చారు. కార్యక్రమంలో ఎర్రసానిపల్లి పంచాయతీలోనితెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగాతోనే మెరుగైన ఆరోగ్యం




**కలికిరిమేజర్ న్యూస్:** యోగాతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో భానుమూర్తి రావు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం కలికిరి మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్ మహేశ్వరిబాయ్ఆధ్వర్యంలోఅన్నిశాఖలసిబ్బందితో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను ప్రతిరోజు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమానికిప్రజలందరూసహకరిం చాలని కోరారు. అనంతరంకలికిరి ఎంపీడీవో కార్యాలయం నుండి క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు

– డిఎస్పీ మహేంద్ర హెచ్చరిక

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్పీ మహేంద్ర హెచ్చరించారు. సోమ వారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేంద్రమాట్లాడుతూ ఇటీవలకాలంలోపలువురు చిన్న సంఘటనలకు సైతం రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి జనజీవనాన్ని స్థంబింపచేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇది సరైన పద్దతి కాదని హితవు పలికారు. ఆదివారం మదనపల్లె రూరల్ మండలంలోని తురకపల్లె సమీపంలో కొందరు ఆవులను,లేగ దూడలను అక్రమంగా కట్టేస్తారని తెలియడంతో సకాలంలో పోలీస్ శాఖ స్పందించిందని గుర్తుచేశారు. తమ సిబ్బంది అక్కడికి వెళ్లి అక్రమంగా ఉన్న జెర్సీ ఆవులు,లేగ దూడలను మొత్తం 11 ఆవులను స్థానిక బసినికొండలోని గో సంరక్షణకు శాలకు తరలించమన్నారు. అదేవిధంగా పంచాయతీ అధికారులను ఈ విషయమై విచారణ జరపమని తెలిపామ న్నారు. పోలీసులు సైతం కేసు నమోదు చేసి సమగ్ర విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. సకాలం లో పోలీసులు స్పందించి చర్యలు చేపట్టినప్పటికీ కొందరు అనవసరంగా రోడ్లెక్కి ధర్నాలు, నిరసనలు తెలపడం చట్ట వ్యతిరేకమన్నారు. ఎవరైనా సరే పోలీసు అనుమతి లేకుండా రోడ్లపై ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు తెలియజేసినా,ప్రజల ప్రశాంతతకు భంగం వాటిల్లేలా ప్రవర్తిం చినాకఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



రాత్రి 10.30 గంటల వరకే హొటళ్ళు,దుకాణాలు నిర్వహించాలి : పట్టణంలో రాత్రి 10:30 గంటల్లోపే అన్ని దుకాణాలు, హొటళ్లు మూసివేయా లని డిఎస్పి పట్టణ ప్రజలకు,హొటళ్ళు,దుకాణదా రులకు సూచిం చారు. రాత్రి10:30 గంటల తర్వాత హొటల్స్,దుకాణాలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించే చేతుల్లోకి తీసుకుంటే కటడిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి తెలిపారు.

# రైతు బిడ్డ విష్ణుకు ప్రతిభా అవార్డు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం, గూడుపల్లి గ్రామానికి చెందిన భీమిశెట్టి విష్ణు. ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి, తన తల్లిదండ్రుల కష్టాలను కళ్లారా చూసి, వాటిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాడు. పదవ తరగతి పరీక్షల్లో ఏకంగా 579 మార్కులు సాధించి, ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యాడు. విష్ణుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఇది విష్ణుకు మాత్రమే కాదు, మండలానికి గూడుపల్లి గ్రామానికి యావత్ అన్నమయ్య జిల్లాకు గర్వకారణం. విష్ణు అన్నయ్య విఘ్నేష్ కూడా ఈ యేడు ఇంటర్ లో 943 మార్కులు సాధిం చాడు. తండ్రి లక్ష్మీ కుమార్ రైతు కాగా, తల్లి అమృత అంగన్‌వాడీ సేవకురాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిరంతర శ్రమ, అంకితభావంతో పనిచేసే తల్లిదండ్రుల స్ఫూర్తితోనే విష్ణు ఈ విజయాన్ని సాధించాడు. విష్ణు విజయంతో అధికారులు, గ్రామ ప్రజలు విద్యార్థిని అభినందించారు.

## ఎంజెపిఎబిసి నందలూరు విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ అవార్డు




**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నందు గల మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల నందలూరులో చదివిన విద్యార్థిని అయినటువంటి వెంకట శైలజ పదవ తరగతి పరీక్షలో 579 మార్కులు సాధించి సోమవారం రాయచోటి నందు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ 2025 అవార్డును అందుకున్నది. ఈ అవార్డుతమ విద్యార్థిని అందుకోవటం చాలా గర్వంగా ఉందని అలాగే తమ పాఠశాల విద్యార్థులనాణ్యమైన విద్యను అందించుటకు కృషిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరీ . ఈ అవార్డు సాధించిన వెంకట శైలజ ను అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది అభినందించడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యమే మహాభాగ్యం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం మండల అగ్రికల్చర్ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులైన ఆకుకూరలు, కూరగాయల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగినది. అక్కడ రైతులు పండించిన ఆరోగ్యకరమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలని సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో చియ్యవరం యూనిట్ ఇన్చార్జ్ సుబ్బరాయుడు, వీపీఆర్ కండ్రిక ఇన్చార్జ్ గోవింద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఐసీఆర్పీఎస్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.



# 4వ రోజు హెల్పింగ్ హ్యాండ్స్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అన్నమయ్య జిల్లా స్కౌట్ గైడ్ ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా 4 వ రోజు సోమవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మానవతా విలువలు, దేశ భక్తి, సేవా భావం, సమాజాభివృద్ధి విషయాలమీదవిద్యార్థులకుఅవగాహనకల్పించడం 12 మంది విద్యార్థులతో మాట్లాడించడం జరిగింది. విద్యార్థులు పర్యావరణం, దేశ భక్తి, విద్యార్థి నులు నేడు సమాజ పరిస్థితిని బట్టి ఏ విధంగా నడుచు కోవాల,సమస్యలను ఏ విధంగా పరిష్కరించాల అనే విషయం మీద చక్కగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్కౌట్ గైడ్ కెప్టెన్ శ్రీమతి గోవిందమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు వెంకట రమణ, సుబ్బారావు, జితేంద్ర, కావ్య, మరియు అన్నమయ్య జిల్లా లోని వివిధ పాఠశాలలకుచెందిన100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మాట్లాడిన వారికి బహుమతులు అందజేశారు.



విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664